




19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

శనివారం 24 జనవరి 2026 పేజీలు 8


# నేటి దినపత్రిక సూర్య 2026 క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన సెంట్రల్ ఎమ్మెల్యే

**బడుగు బలహీన వర్గాలకు అండగా నిలవాలి**

**19వ వసంతాల సూర్య ప్రయాణం అభినందనీయం**

**విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు**



విజయవాడ సెంట్రల్, మేజర్ న్యూస్ : 19వ వసంతాల సూర్య ప్రయాణం అభినందనీయమని సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం బీఆర్టీఎస్ రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యేని నేటి దినపత్రిక సూర్య ఎన్టీఆర్ కృష్ణా జిల్లాల బ్యూరో చీఫ్ ఎన్.వెంకట్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం నేటి దినపత్రిక సూర్య 2026 క్యాలెండర్, డైరీని సెంట్రల్ బోండా ఉమామహేశ్వరరావు ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 19 వసంతాలను పూర్తి చేసుకున్న నేటిదినపత్రిక సూర్యకు, యాజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధే పత్రికలని, అలాంటి పత్రికలకు ప్రజల ఆధరాభిమానాలు ఎప్పుడు తోడుగా ఉంటాయన్నారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలవడమే పత్రిక ధర్మమని, ఆ ధర్మాన్ని కాపాడుతుండడం వలన ఇన్నేళ్లుగా నేటిదినప్రతిక సూర్యని ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. పేదలకు అండగా, న్యాయం పక్షాన సూర్య పోరాటం ఇలాగే కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దేవరపు మాల్యాద్రి, బాబి, వెంకీ, నేటి దినపత్రిక సూర్య ఎన్టీఆర్ కృష్ణా జిల్లాల ఎడిషన్ ఇన్‌చార్జ్ కొడాలి ప్రేమ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సేఫ్ డ్రైవ్... సేవ్ లైఫ్...



హెల్మెట్ ప్రాణానికి కవచం లాంటిది..

హెల్మెట్‌తో డ్రైవ్ చెయ్యండి సురక్షితంగా గమ్యానికి చేరండి..

ఎన్టీఆర్‌జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.

2

### గుడివాడలో ఆరు ఎకరాల్లో.....

# క్రికెట్ పిచ్ అభివృద్ధి





- గుడివాడ ఖ్యాతి మరింత పెరిగేలా జాతీయ కబడ్డీ పోటీలు
- ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
- గుడివాడలో మరిన్ని జాతీయ పోటీలు నిర్వహిస్తాం
- ఎమ్మెల్యే రాము

వివరాలు 2లో...

### నకిలీ (పీడీఎస్) రైస్

## అక్రమ రవాణా

సమాచారంతో పీడీఎస్ రైస్‌ను అదుపులోకి తీసుకున్న తహసీల్దార్

వివరాలు 2లో



### ఏపీ అభివృద్ధి అనే పుస్తకంలో

# సువర్ణాక్షరాలతో లిఖించదగిన పేజీ 'నారా లోకేశ్'

**మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్, మెడికల్ క్యాంపుల ఏర్పాటు**

కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి అనే పుస్తకంలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పేజీ 'నారా లోకేశ్' అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మెగా రక్తదానం, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. పలు ప్రాంతాల్లో అన్నదాన శిభిరాలు నిర్వహించారు. మంత్రి కొల్లు రవీంద్ర రక్తదానం చేసిన వారిని అభినందించారు. పండ్ల రసం అందించి

2



# గుడివాడలో ఆరు ఎకరాల్లో..... క్రికెట్ పిచ్ అభివృద్ధి చేస్తాం

**గుడివాడ మేజర్ న్యూస్ :** గుడివాడ ఖ్యాతి పెంపొందేలా జాతీయ కబడ్డీ పోటీలు విజయవంతంగా జరగడం సంతోషకరమని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ హర్షం వ్యక్తం చేశారు. పట్టణాలు అభివృద్ధి చెందాలన్న ఆకాంక్షతో మంత్రి లోకేష్ ఇచ్చిన అవకాశాన్ని, టోర్నమెంట్ విజయవంతంతో గుడివాడ ప్రజలు సద్వినియోగం చేసుకున్నారని కొనియాడారు. గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో గత ఐదు రోజులుగా జరుగుతున్న....69వ నేషనల్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ - 14 బాలికల జాతీయ కబడ్డీ పోటీలు,విజయవంతంగా ముగిసాయి. శుక్రవారం జరిగిన ఫైనల్ పోటీల్లో... హిమాచల్ ప్రదేశ్ జట్టుపై, హర్యానా జట్టు విజయం సాధించి ప్రథమ స్థానంలో, నిలవగా హిమాచల్ ప్రదేశ్ ద్వితీయ స్థానంతో సరిపెట్టుకుంది. మూడు,నాలుగు స్థానాలకు జరిగిన పోటీల్లో తమిళనాడు జట్టుపై మహారాష్ట్ర జట్టు విజయం సాధించింది. ఈ ఫైనల్ మ్యాచ్ ఎంపీ కేశినేని శివనాథ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎంపీ కేశినేని శివనాథ్ ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకుని... ఫైనల్ పోటీలను ప్రారంభించారు. ఫైనల్ పోటీలను తిలకించేందుకు వేలాదిగా ప్రేక్షకులు,విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న, ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు మ్యాచ్ తిలకించటంతో పాటు, క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.... గుడివాడ లాంటి చిన్న పట్టణంలో జాతీయ క్రీడలు విజయవంతంగా జరగడం సంతోషకరమన్నారు. గుడివాడలో జాతీయ క్రీడలకు అవకాశం ఇచ్చినందుకు మంత్రి నారా లోకేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి మేరకు



స్టేడియంలో క్రీడల అభివృద్ధికి, గుడివాడలో ఆరు ఎకరాల్లో క్రికెట్ పిచ్ ఏర్పాటుకు చేస్తామని ఎంపీ కేశినేని శివనాథ్ హామీ ఇచ్చారు. లోకేష్ పుట్టినరోజున ఆయనకు శుభాకాంక్షలు గా ఫైనల్ పోటీలు జరగడం హర్షనీయమన్నారు. గుడివాడ మీద ప్రేమ ఉన్న వ్యక్తి ఎమ్మెల్యే అయితే ప్రజలకు ఎంత మేలు జరుగుతుందో అనటానికి ఎమ్మెల్యే రాము ప్రత్యక్షంగా నిదర్శనం అంటూ కొనియాడారు. గుడివాడ ప్రజలు మరిన్ని జాతీయ పోటీలను రానున్న రోజుల్లో చూస్తారన్నారు. నేషనల్ టోర్నమెంట్ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి, చక్కటి ఆతిథ్యం ఇచ్చిన ఎమ్మెల్యే రాము,నిర్వాహకులను ఎంపీ కేశినేని శివనాథ్ అభినందించారు. పోటీల్లో క్రీడాకారులు చక్కటి ప్రదర్శన చేశారని కొనియాడారు. గుడివాడ ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్, గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో క్రీడల అభివృద్ధి, క్రికెట్ క్రీడాకారుల ప్రోత్సాహకానికి సహకరిస్తానని ముందుకు రావడం సంతోషకరమన్నారు. గుడివాడ ప్రజల తరఫున ఎంపీ కేశినేని శివనాథ్ కి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ధన్యవాదాలు తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న మాట్లాడుతూ.... అందరూ కలిసి గుడివాడలో పెద్ద ఎత్తున జాతీయ క్రీడలను విజయవంతం చేయడం మంచి విషయం అన్నారు. అనంతరం గుడివాడలో మర్చిపోలేని విధంగా చక్కటి ఆతిథ్యం ఇచ్చారని వివిధ రాష్ట్రాలకు చెందిన కోచ్ లు,, క్రీడాకారులు పేర్కొన్నారు. తమకు చక్కటి వసతులు కల్పించిన ఎమ్మెల్యే రాము, నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.పోటీలు ఎంతో ఘనంగా జరిగేలా గుడివాడ ఎమ్మెల్యే రాము అందించిన సహకారాన్ని ఎన్నటికీ మరువలేమని, ఫెడరేషన్ పెద్దలు పేర్కొన్నారు. అనంతరం ఫెడరేషన్ పెద్దలు, కోచ్ లు, స్పోర్ట్స్ కమిటీల పెద్దలు, సీనియర్ క్రీడాకారులను ఎమ్మెల్యే రాము సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గాస్పెల్ ప్రేయర్ టెంపుల్ మినిస్ట్రీస్ కన్వీనర్ సజ్జా బర్నబాస్, గుడివాడ మండల, నందివాడ మండల టిడిపి అధ్యక్షులు వాసే మురళి, దానేటి సన్యాసిరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్,టిడిపి నాయకులు పండ్రాజు సాంబయ్య, పిన్నమనేని బాబ్జి,లింగం ప్రసాద్,చేకూరు జగన్మోహన్రావు, గోకవరపు సునీల్, కిలారపు రంగ ప్రసాద్, ఏపీ క్రీడా శాఖ, స్కూల్ గేమ్ ఫెడరేషన్ పెద్దలు, విద్యాశాఖ అధికారులు, వేలాదిగా ప్రేక్షకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏపీ అభివృద్ధి అనే పుస్తకంలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పేజీ 'నారా లోకేశ్'

(మొదటిపేజీ తరువాయి)

ధృవీకరణ పత్రాలు అందించారు. పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులో సుమారు 2000 మంది పాల్గొన్నారు.350 మంది రక్తదానం చేశారు. ఒక రోజులో ఇంత మంది రక్తదానం చేయడం ద్వారా జిల్లాలో రికార్డు సృష్టించాలని మంత్రి పేర్కొన్నారు. మెడికల్ క్యాంపులో పరీక్షలు అనంతరం 500 మందికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కేంద్రాల్లో భోజనం వడ్డించారు. రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో రక్తదానాలు, అన్నదానాలు, మెడికల్ క్యాంపులు, సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ఏకైక కారణం నారా లోకేశ్ రాష్ట్రం కోసం పడుతున్న కష్టమేనన్నారు. స్టాన్ ఫోర్డ్ యూనివర్శిటీలో చదువుకుని, ప్రపంచ బ్యాంకులో పని చేసి ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చారు. తాత, తండ్రి స్ఫూర్తితో ప్రజల కోసం పని చేయాలని వస్తే.ఎన్నో రకాలుగా అవమానించారు. మాట్లాడితే హేళన చేశారు. బాడీ షేమింగ్ చేశారు.రాష్ట్రం కోసం, రాష్ట్ర భవిష్యత్ కోసం అన్నింటినీ తట్టుకుని తనను తాను నిరూపించుకున్నారు. పాదయాత్రతో ప్రజా నాయకుడిగా ఎదిగారు. పాదయాత్రలో ఎన్నో అడ్డంకులు సృష్టించినా అన్నింటినీ పంటి బిగువున భరించి పట్టువదలని విక్రమార్కునిలా ప్రతి ఒక్కరిని కలిశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత క్షణం కూడా తీరిక లేకుండా గడుపుతున్నారు. ఒక్క జూమ్ మీటింగుతో రూ.లక్ష కోట్ల పెట్టుబడితో అర్సెల్ మిట్టల్ పరిశ్రమను ఏపీకి తీసుకొచ్చారు. అనేక దేశాలు పోటీ పడినా ప్రపంచ ప్రఖ్యాత గూగుల్ డేటా సెంటర్‌ను ఏపీకి రప్పించారు. ఇప్పుడు కూడా దావోస్‌లో మైనస్ 6 డిగ్రీల చలిలో రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడం కోసం శ్రమిస్తున్నారు. రాష్ట్రం కోసం నారా లోకేశ్ పడుతున్న కష్టాన్ని ప్రజలు గుర్తించి ఈ స్థాయిలో పుట్టిన రోజు వేడుకలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆశీర్వాదాలు అందిస్తున్నారు. నెల రోజుల క్రితం వైసీపీ అధ్యక్షుడు జగన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకల పేరుతో వైసీపీ నేతలు రప్పా రప్పా అంటూ మూగజీవాలను నరికి రాక్షసుల్లా రక్తాభిషేకాలు చేసుకున్నారు. నిండు గర్భిణిని కడుపులో తన్నారు. ఇళ్ళపై దాడులకు తెగబడ్డారు. కానీ నేడు ప్రజలకు సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి. సేవ చేసే వారికి.. రాక్షసానందం పొందేవారికి తేడా ఇక్కడే స్పష్టంగా తెలుస్తోందన్నారు.

**పాదయాత్ర కాదు... పొర్లు దండాలు చేసినా జనం జగన్ రెడ్డిని నమ్మరు**

ఐదేళ్లు అరాచకాలు చేసి, అకృత్యాలకు పాల్పడిన వైసీపీ నేతలు ఇప్పుడు నాయకత్వాన్ని నిలబెట్టుకోవడానికి ఆపసోపాలు పడుతున్నారని మంత్రి కొల్లు రవీంద్ర చురకలంటించారు. వైసీపీ భవిష్యత్తుపై ఆ పార్టీ నాయకత్వానికే నమ్మకం లేదు. వారి అరాచకాలను ప్రజలు గుర్తించి అథ:పాతాళానికి తొక్కేశారు. వైసీపీ భవిష్యత్ అంధకారంగా మారిపోయింది. అందుకే పాదయాత్ర పేరుతో చిరు దీపం వెలిగించేందుకు జగన్ రెడ్డి అవస్థలు పడుతున్నాడు.రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకోవడానికి లేనిపోని అభాండాలు వేస్తున్నాడు. చివరికి సిగ్గులేకుండా క్రెడిట్ చోరీకి నానా గడ్డీ కరుస్తున్నారు. ఒకప్పుడు ట్రాక్టర్లతో దున్నేయాలి, ఎర్రబస్సు రాని భోగాపురానికి ఎయిర్ బస్ అవసరమా అన్న జగన్ రెడ్డి.. ఇప్పుడు భోగాపురం క్రెడిట్ తనదే అంటూ సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడు. అమరావతి, పోలవరం సహా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని తన ఖాతాలో వేసుకునేందుకు తాపత్రయపడుతున్నాడు. పాదయాత్ర కాదు పొర్లు దండాలు పెట్టినా జగన్ రెడ్డిని నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరు. భూముల రీ సర్వే పేరుతో కబ్జా చేసేందుకు ప్రయత్నించాడు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా భూముల దోపిడీకి కుట్ర చేశాడు. తాతల నుండి వచ్చిన ఆస్తి పత్రాలపై కూడా సిగ్గులేకుండా తన బొమ్మలేసుకున్నాడు. సర్వే రాళ్లపై తన బొమ్మలు పేరుతో రూ.750 కోట్లు దోపిడీ చేశాడు. సర్వే పేరుతో దోచుకున్నారు. పిల్లలు తినే తిండిపై, స్కూల్ బెల్టులు, పుస్తకాలపై చివరికి కోడిగుడ్లపై కూడా తన బొమ్మలేసుకున్నాడు. నేడు ఏ ప్రభుత్వ పథకమైనా.. ప్రభుత్వ రాజముద్రతో అందిస్తున్నాం. అది కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి. ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది ప్రజలు అనే కనీస జ్ఞానం లేకపోతే ఎలా? అసెంబ్లీకి రాకుండా దొంగ సంతకాలు పెట్టి జీతాలు తీసుకోవడానికి వైసీపీ నేతలు సిగ్గుపడాలి. ఓట్లేసి గెలిపించిన ప్రజల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలని అనే కనీస ఇంగితం లేని వ్యక్తి జగన్ రెడ్డి. ఇప్పటికైనా జగన్ రెడ్డి మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకోవాలి. లేకుంటే 11 సీట్లు కూడా గల్లంతవ్వడం తథ్యమని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎంఎస్ ఛైర్మన్, జనసేన ఇంఛార్జి బండి రామకృష్ణ, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరందకి వెంకట గురుమూర్తి, ప్రధాన కార్యదర్శి గోపు సత్యన్నారాయణ,మార్కెట్ యార్డు ఛైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ మచిలీపట్నం మున్సిపల్ మాజీ ఛైర్మన్ బాబాప్రసాద్, గొర్రెపాటి గోపీచంద్, టౌన్ అధ్యక్షులు లోగిశెట్టి స్వామి, మండల అధ్యక్షులు కాగిత వెంకటేశ్వర రావు, లంకె నారాయణ ప్రసాద్, కొక్కిలిగడ్డ నాగ రమేష్ పాల్గొన్నారు.

# సేఫ్ డ్రైవ్... సేవ్ లైఫ్...

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ద్విచక్ర వాహన చోదకుల ప్రాణాలకు హెల్మెట్ రక్షణ కవచం లాంటిదని హెల్మెట్ ధరించి వాహనం నడిపి సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలని ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ వాహన చోదకులకు సూచించారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా రవాణా, పోలీసు శాఖల అధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మహిళల బైక్ ర్యాలీ ని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ కలెక్టరేట్ వద్ద నుండి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలలో హెల్మెట్ ధరించి వాహనాలను నడపడం పై పూర్తి అవగాహన కల్పించేందుకు బైక్ ర్యాలీ ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళలలో చైతన్యం పెరిగి ఉద్యోగ వ్యాపార రంగాలలో ఎంతగానో రాణిస్తున్నారన్నారు. దైనందిక జీవితంలో మహిళలు అవసరాలకు అనుగుణంగా ద్విచక్ర వాహనాలను ఉపయోగిస్తున్నారన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే మహిళల సంఖ్య నానాటికి పెరుగుతున్న తరుణంలో హెల్మెట్ ధరించడంపై మహిళలకు అవగాహన కల్పించి చైతన్య వంతులను చేయడం ఎంతో అవసరమన్నారు. జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ శాతం వాహనాలు నిర్లక్ష్యంగా నడవడం, ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించడం వలన జరుగుతున్నట్లు నివేదికలు తెలియజేస్తున్నాయన్నారు. ముఖ్యంగా హెల్మెట్ లేకుండా బైక్ నడపడం సురక్షితం కాదన్నారు. రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించకపోవడం వలనేనని ఎక్కువ శాతం మరణాల బారిన పడుతున్నారన్నారు. హెల్మెట్ ద్విచక్ర వాహనదారుల ప్రాణాలకు రక్షణ కవచం లాంటిదనే విషయాన్ని ప్రతి ఒక్కరిలో గుర్తించేలా అవగాహన కల్పించే మరణాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ



భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ కోరారు. డీసీపీ ఎస్ కె హసీనా బేగం మాట్లాడుతూ కార్లు ద్విచక్ర వాహనాలు నడిపే వాహన చోదకులు సీటు బెల్టు హెల్మెట్ తప్పక ధరించి వాహనాలను నడపాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా పోలీసు రవాణాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో మహిళలతో బైక్ ర్యాలీని నిర్వహించి హెల్మెట్ వాడకంపై పూర్తి అవగాహన కల్పిస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు హెల్మెట్ ధరించని కారణంగా నిండు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ వినియోగించాలన్నారు. ద్విచక్ర వాహనదారులపై ప్రత్యేక నిఘా ఉంచి హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తున్నట్లు తెలిపారు. మహిళా బైక్ హెల్మెట్ ర్యాలీ లో ఎసిపి వంశీధర్ గౌడ్, ఆర్టీఓలు ఆర్ ప్రవీణ్, కె. వెంకటేశ్వరరావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎండి అలీ, కె. శివరాం గౌడ్, ఎ.ఉదయ్ శివప్రసాద్, సిహెచ్ గీతాంజలి కెబిఎన్ కళాశాల ఏవో నారాయణ రావు, పలువురు మహిళాలు పాల్గొన్నారు.

# నకిలీ (పీడీఎస్) రైస్ అక్రమ రవాణా


**వత్సవాయి : జనవరి 23 మేజర్ న్యూస్ :** నాణ్యత గల రైస్ కంటే దీటుగా పీడీఎస్ రైస్ ను దళారులు మెరుపులు దిద్ది పాలిష్ పట్టి సుమారు 20 క్వింటాల పీడీఎస్ రైసును అక్రమంగా రవాణా చేస్తున్నట్లు తగిన సమాచారం మేరకు వత్సవాయి



మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ జనార్ధన్ గోపినేనిపాలెం వీఆర్ఓ తో కలిసి అదుపులోకి తీసుకోవడం జరిగింది. వివరాల్లోకి వెళ్ళితే మండలంలోని చిట్యాల గ్రామంలో ఉన్న ఓ రైస్ మిల్లులో రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచడమే కాకుండా ఆ పీడీఎస్ రైస్ కు పాలిష్ పట్టి మెరుపులు దిద్ది మసిబూసి మారేడు కాయ చేసినట్లు గా ఆ రేషన్ బియ్యాన్ని నాణ్యత గల బియ్యం గా తయారుచేసి దానికి అనధికారకంగా బిల్లులను సృష్టించి తెలంగాణ ప్రాంతానికి తరలిస్తున్నట్లుగా వచ్చిన రహస్య సమాచార మేరకు దాడులు నిర్వహించి ప్రాథమిక పరీక్షల అనంతరం పీడీఎస్ రైస్ గా అనుమానం రావడంతో తహసీల్దార్ ఆ లారీని స్వాదీన పరుచుకున్నట్లు తెలుస్తోంది. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ ప్రాథమిక విచారణలో లారీలో ఉన్న రైసును పరీక్షల నిర్వహించగా పీడీఎస్ రైస్ గా అనుమానం రావడం జరిగిందని నిర్ధారణ కోసం జిల్లా ఉన్నతాధికారులకు పంపించి అక్కడ వచ్చిన పరీక్షల ఫలితంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం పీడీఎస్ రైస్ గా ప్రాథమిక విచారణలో తేలటంతో పీడీఎస్ రైస్ లోడుతో ఉన్న లారీని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారణ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

# ఇంద్రియా వారి గజెల్‌తో విజయవాడ మెరుస్తోంది

**విజయవాడ, జనవరి 23, మేజర్ న్యూస్ :** ఆదిత్య బిర్లా గ్రూప్ నుండి ఆభరణాల బ్రాండ్ అయిన ఇంద్రియా, తన విజయవాడ దుకాణములో ఈరోజు మెరిసే గజెల్ ఆర్ట్ ఇన్స్టలేషన్ యొక్క ప్రత్యేక ఆవిష్కరణను నిర్వహించింది. ఈ వేడుక రాబోయే పెళ్ళిళ్ళ సీజన్ కోసం ఇంద్రియా సంబరాలను సూచిస్తుంది. ఇంద్రియా వారి అద్భుతమైన గజెల్ ఇన్స్టలేషన్ అక్కడ ఉన్న అందరిని ఆకట్టుకుంది. బంగారు మెష్ ఉపయోగించి సున్నితమైన పువ్వుల అంశాలతో తయారు చేయబడిన ఈ అందమైన కళాకృతిపై వెలుతురు పడినప్పుడు రంగురంగులుగా ప్రతిబింబించి ఆకర్షణీయమైన విజువల్ డిస్ప్లేను అందించింది. ఇంద్రియా యొక్క ప్రత్యేక శైలి గాజుల ద్వారా ప్రేరేపించబడిన ఇన్స్టలేషన్ అడుగుభాగం సంప్రదాయిక హస్తకళానైపుణ్యాన్ని, సమకాలీన కళల కలయికను చూపింది. ఒక కళాకృతి కంటే ఎక్కువగా, గజెల్ భారతీయ మహిళల శక్తి, చక్కదనాన్ని సూచిస్తుంది. మనోహరంగా, ధీమాగా ఉన్న రూపం లోతుగా-పాతుకుపోయిన సంప్రదాయాన్ని ఆధునిక శైలితో సమ్మిళితం చేయాలనే ఇంద్రియా యొక్క భావజాలాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ కార్యక్రమములో మాట్లాడుతూ, శాంతిస్వరూప్ పాండా, మార్కెటింగ్ & విజువల్ మర్కెండైజింగ్ హెడ్, ఇంద్రియా, ఇలా అన్నారు, “మా ఇంద్రియా గజెల్ ఆర్ట్ ఇన్స్టలేషన్ హస్తకళల పట్ల మా నిబద్ధత, పెళ్ళిళ్ళ సీజన్ సంబరాలలో మా ఆనందాన్ని సూచిస్తుంది. గజెల్ లో ఇంద్రియా విలువైన భారతీయ మహిళల లావణ్యము, చక్కదనము ఉన్నాయి. దీని మనోహరమైన ఉనికి సంప్రదాయాలు పాతుకుపోయిన ఆధునిక భారతీయ మహిళల అభిరుచిని ప్రతిబింబిస్తుంది. ఈ ఇన్స్టలేషన్ విజయవాడలోని మా వినియోగదారుల శ్రేయస్సు, అభిమానానికి చిహ్నంగా నిలుస్తుందని మేము ఆశిస్తున్నాము. ఇటువంటి కళ, ఆభరణాల అర్థవంతమైన వేడుకలతో ఈ పెళ్ళిళ్ళ సీజన్ ప్రారంభం అవుతున్నందుకు మేమెంతో సంతోషిస్తున్నాము.” ఎంజి రోడ్, విజయవాడలో ఉన్న ఇంద్రియా వారి దుకాణము ఆదిత్య బిర్లా గ్రూప్ యొక్క ఉత్తమ పనితనపు వారసత్వాన్ని నిలుపుతుంది. ఈ దుకాణములో పండుగ, పెళ్ళిళ్ళ సీజన్ కోసం




బంగారం, వజ్రాలు, పోల్కి డిజైన్ల విస్తృతమైన కలెక్షన్ ఉంది.

## విన్నకోట పంచాయతీ కార్యదర్శిగా ఫణిదీప్



**గుడ్లవల్లేరు జనవరి 23 మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలం విన్నకోట గ్రామపంచాయతీ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శిగా ఫణిదీప్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట నుండి పదోన్నతిపై గుడ్లవల్లేరు మండలం విన్న కోట పంచాయతీకి బదిలీపై వచ్చినారు. గుడ్లవల్లేరు ఎంపీడీఓ ఎండి ఇమ్రాన్‌కు జాయినింగ్ రిపోర్టు సమర్పించి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు కార్యదర్శులు అభినందనలు తెలిపారు.

## ఓటు హక్కుపై అవగాహన



**మొవ్వ మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన మొవ్వ వి ఎస్ ఆర్ ప్రభుత్వం డిగ్రీ, పీజీ కళాశాలలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎం. సుందర్ రావు ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ఎస్. మాధవి అధ్యక్షతన జాతీయ ఓటర్ల దినోత్సవంలో భాగంగా శుక్రవారం జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ నిర్వహించారు. అలాగే విద్యార్థిని విద్యార్థులకు కళాశాలలో ఓటర్ల దినోత్సవ ప్రాముఖ్యతను, అవగాహన కలిగే విధంగా విద్యార్థుల విద్యార్థులు పోస్టర్ ప్రజెంటేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కే.ఆర్. మంజుల, డాక్టర్ శ్రీకాంత్, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెలగలేరు, వెంకటాపురం గ్రామాలలో బాల్యవివాహాలపై అవగాహన




**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు మండలం వెలగలేరు, వెంకటాపురం గ్రామాలలో శుక్రవారం మైలవరం ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. వెలగలేరు సెక్టార్ సూపర్వైజర్ ఐ.అన్నమ్మ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల పెద్దలు, ముస్లిం సోదరులు అంగన్వాడీ కార్యకర్తలు గ్రామస్తులు తో ప్రతిజ్ఞ నిర్వహించారు. బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలు గురించి అన్నమ్మ మాట్లాడి ఆలోచింపజేశారు. కొందరు తల్లిదండ్రులు అవగాహన లేకుండా తమ ఇంట్లో బాలికలకు వివాహం చేయటం వలన వారు అనారోగ్య నికి గురై మాతా శిశు మరణాలు సంభవించి వారు మంచి భవిష్యత్తును కోల్పోతున్నారని కనుక బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని అన్నమ్మ చేరుకున్నారు. అలాగే గ్రామాలలో ఎవరైనా బాల్యవివాహాలు జరిపిస్తే 100,112,1098 అనే టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం అందించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలగలేరు గ్రామ ఉపసర్పంచ్ కిలారు వెంకటరత్నం, వీఆర్వో యాకూబ్,అంగన్వాడి కార్యకర్తలు వంగూరి నిర్మలాదేవి గ్రామ నాయకులు చిరుమామిళ్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చేతివృత్తులను కూటమి ప్రభుత్వం ఎప్పుడు విస్మరించదు

### ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ వెల్లడి

**పెడన, మేజర్ న్యూస్ :** చేతివృత్తులను చేనేత పరిశ్రమలను కూటమి ప్రభుత్వం ఎప్పుడు విస్మరించదని ఆ వృత్తుల వారికి పెద్దపీట వేస్తుందని నియోజవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేనేత సహకార సంఘాలకు త్రిఫ్ట్ ఫండ్ బకాయిలు విడుదల చేసిన నేపథ్యంలో శుక్రవారం జిల్లాలోని చేనేత సహకార సంఘాల మేనేజర్లు, సిబ్బంది ఆయనకు తమ పార్టీ కార్యాలయంలో కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ జిల్లాలోని 27 చేనేత సహకార సంఘాలకు 2017-2018 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ 87.77 లక్షల రూపాయలు ప్రభుత్వం విడుదల చేసింది.దీనివలన జిల్లాలోని సుమారు 2 వేల మంది చేనేత కార్మికులు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. అనంతరం విడుదలైన త్రిప్ట ఫండ్ బకాయిల మొత్తాన్ని డిపాజిట్ రూపంలో కాకుండా నేరుగా కార్మికుల ఖాతాలోకి జమ అయ్యేవిధంగా అధికారులకు సూచించవలసిందిగా సహకార సంఘాల మేనేజర్లు సిబ్బంది ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్,రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో యక్కల నాగేశ్వరావు, కుర్మా వాసు, పేరిశెట్టి విజయ్,పిచ్చుక కోట ప్రసాద్,పాండురంగ విఠల్ లింగం, తుమ్మలచర్ల మురళీకృష్ణ,యక్కల కోటిలింగం,పృథివి లంబోదరరావు, పేరక ప్రసాద్,మువ్వల నాగేంద్రం తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ రూ.29.26 లక్షలు మంజూరు



**మైలవరం, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.29.26 లక్షల ఆర్థిక సహాయం 43 మంది లబ్ధిదారులకు మంజూరైనట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు తెలిపారు. మైలవరం పట్టణంలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రియంబర్స్మెంట్ చెక్కులతో పాటు లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి)లను, సీఎం సందేశ పత్రాలను శుక్రవారం లబ్దిదారులకు అందజేశారు. 30 మందికి రూ.9,23,564 ల రీయంబర్స్మెంట్ చెక్కులు మంజూరు కాగా, 13 మందికి రూ.20,02,578లు లెటర్ ఆఫ్ క్రెడిట్ రూపంలో మంజూరైంది. వీటిని అందచేసిన అనంతరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ లబ్దిదారులతో మాట్లాడుతూ వారి ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులందరూ అంకితభావంతో పనిచేయాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణ జిల్లా పరిషత్ పరిధిలోని వివిధ మండలాల్లో మండల పరిషత్ కార్యాలయాలు, జిల్లా పరిషత్ హై స్కూల్ లో పనిచేస్తున్న 20 మంది జూనియర్ అసిస్టెంట్లకు, 5 మంది టైపిస్టులకు మొత్తం 25 మందికి సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించి శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశం మందిరంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో కన్నమ్మ నాయుడు, డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

UJJIVAN SMALL FINANCE BANK
Build a Better Life

## ఉజ్జీవన్ బ్యాంక్ త్రైమాసిక ఆర్థిక ఫలితాల ప్రకటన

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ 2025 డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికానికి తమ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ఉజ్జీవన్ ఎస్ఎఫ్‌బీ డిపాజిట్లు త్రైమాసిక ప్రాతిపదికన 7.7 శాతం, వార్షిక ప్రాతిపదినక 22.4 శాతం వృద్ధి చెంది రూ. 42,223 కోట్లకు చేరాయి. 2025 డిసెంబర్ నాటికి క్రెడిట్-డిపాజిట్ నిష్పత్తి 88 శాతంగా ఉంది. నాణ్యమైన కొత్త కస్టమర్లను సమకూర్చుకోవడంపై స్పష్టమైన ఫోకస్, ప్రస్తుత బ్యాంకు కస్టమర్లతో మరింతగా మమేకమయ్యేందుకు తోడ్పడే ప్రత్యేక మాధ్యమాల దన్నుతో వరుసగా 2 త్రైమాసికాల్లో సీఏఎస్ఏ శాతం 27 పైగా నమోదైంది. ఎఫ్వై 26 ప్రథమార్థంలో డిపాజిట్ రేట్ల కోత చేపట్టినందున నిధుల సమీకరణ వ్యయాలు తక్కువ స్థాయిలో కొనసాగుతున్నాయి. లిక్విడిటీ ప్రణాళికలు మెరుగ్గా ఉంటున్నాయి. వార్షిక ప్రాతిపదికన త్రైమాసికంలో సీవోఎఫ్ 49 బీపీఎస్ తగ్గి 7.08 శాతంగా ఉంది.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** ది 24.01.2026, శనివారం ఉదయం 8:00 గంటల నుండి 11.00 గంటల వరకూ కృష్ణలంక సెక్షన్, 33కెవి/11కెవి ఆర్టీసీ సబ్ స్టేషన్ పరిధిలో, సబ్ స్టేషన్ మెయింటెనెన్స్, 11 కెవి భ్రమరాంబపురం విద్యుత్ లైన్ల మరమ్మత్తులు, మైంటెనెన్సు నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని విజయవాడ టౌన్, ఏపీసీపీడీసీయల్ కార్యనిర్వాహక ఇంజనీర్ పి. రవీంద్రబాబు శుక్రవారం ఓ ప్రకటనలో కృష్ణలంక ఏఈ ఎం. రవికుమార్ తెలిపారు.

**విద్యుత్ సరఫరా నిలుపు ప్రదేశాలు :-** కృష్ణలంక పరిధిలో... కోత మిషన్ రోడ్డు, ఆనంద భవన్ రోడ్డు, సతీష్ కుమార్ రోడ్డు, మలేరియా హాస్పిటల్ ఏరియా,ఐతే రాములు కొట్టు ఏరియా, గంగానమ్మ గుడి ఏరియా, బైరెడ్డి వారి వీధి, భ్రమరాంపురం ఏరియాఆయా తదితర ఏరియాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని తెలియజేయడమైనది. కావున ఆ ఏరియాలలోని విద్యుత్ వినియోగదారులు సహకరించగలరు.

## బీజేపీ మాజీ జాతీయ సంఘటన మంత్రి శ్రీరామ్ మాధవ్‌కు ఘన స్వాగతం



**గన్నవరం, జనవరి 23, మేజర్ న్యూస్ :** ఆర్ఎ స్ఎస్ సీనియర్ నాయకులు, బీజేపీ మాజీ జాతీ య సంఘటన మంత్రి శ్రీరామ్ మాధవ్‌కు గన్నవరం విమానాశ్రయంలో బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బుచ్చి రాజు, కృష్ణా జిల్లా మాజీ అధ్యక్షులు రాజబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి శేషకుమార్, గన్నవరం బీజేపీ నాయకులు నిడమర్తి నాగేశ్వరావు, మోర్ల మహీధర్ శ్రీనివాస్ తదితరులు కలిసి శ్రీరామ్ మాధవ్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి ఆత్మీయంగా అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో పార్టీ కార్యకలా పాలపై, రాజకీయ పరిణామాలపై శ్రీరామ్ మాధవ్‌తో నాయకులు స్వల్పం గా చర్చించినట్లు సమాచారం. పార్టీని మరింత బలోపేతం చేయడానికి కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.

## పాఠశాలకు ఫ్యాన్లు బహుకరణ



**మొవ్వ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ప్రాచ్యోన్నత పాఠశాల పాఠశాలకు13000/- విలువచేసే రెండు పెడస్టల్ ఫ్యాన్లను పాఠశాల పూర్వ విద్యార్థి రామకృష్ణ చార్యులు పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు అమ్మిరెడ్డి అనుపల్లవి భువనేశ్వరికి శుక్రవారం అందించారు. పెడస్టల్ ఫ్యాన్లను బహుకరించిన రామకృష్ణాచార్యులను ఎస్.ఎం.సి చైర్మన్ సేలం వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ పామర్తి పద్మా విజయ, పలువురు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు, పలువురు ఉపాధ్యాయులు సిబ్బంది అభినందించి, ధన్యవాదాలు తెలిపారు.

# వాడవాడలా ప్రభంజనంలా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**ఇబ్రహీంపట్నంలో ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు**

**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** అన్న ఎన్టీఆర్ ఆశయాలు పుణికి పుచ్చుకుని, దార్శనికులు సీఎం చంద్రబాబు అడుగుజాడల్లో నడుస్తూ ఏపీ సమగ్రాభివృద్ధికి, పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న తెలుగు ప్రజల ఆశాదీపం మంత్రి నారా లోకేష్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు ఆకాంక్షించారు. ఏపీ ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలను శుక్రవారం ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. భారీ కేకును కట్ చేశారు. అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. కొండపల్లి మున్సిపాలిటీలోని హజరత్ సయ్యద్ షా బుఖారి బాబా దర్గా వద్ద మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ యువగళం పాదయాత్రతో ప్రభంజనం సృష్టించి, ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్న మంత్రి లోకేష్ వారి సమస్యల పరిష్కార దిశగా పాలనలో నూతన సంస్కరణలు అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని ప్రగతిపథంలో పయనింప చేయటంతో పాటు, తెలుగుదేశం పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చుదిద్దుతున్నారని అన్నారు. విద్యతోనే సర్వతోముఖాభివృద్ధి అని భావించి, పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు విద్యాశాఖలో ఎన్నో కీలకమైన నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు. కార్పొరేట్ విద్యను పేదలకు చేర్చారని అన్నారు. రాష్టానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తెచ్చి ఇక్కడ భారీగా ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తున్నారన్నారు. దక్షిణ భారతదేశంలోనే సమర్థవంతమైన నాయకునిగా లోకేష్ ప్రసిద్ధి చెందుతున్నారన్నారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

**విస్సన్నపేట పట్టణం బస్టాండ్‌లో..**



**విస్సన్నపేట మేజర్ న్యూస్ :** విస్సన్నపేట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాబా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం విస్సన్నపేట పట్టణంలో బస్టాండ్‌లో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుటమైనది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమన్ని విజయవంతంగా జరుపుటమైనది.

**కొత్తూరు తాడేపల్లి గ్రామంలో..**



**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్:** మండలం కొత్తూరు తాడేపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ ఐటీ, మానవవనరుల అభివృద్ధి శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవం సందర్భంగా గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చేబ్రోలు సాయి ఆధ్వర్యంలో కె. తాడేపల్లి గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చేబ్రోలు సాయి. రూరల్ మండలం బిసి సెల్ అధ్యక్షులు వేములకొండ నాగరాజు, కొత్తపల్లి పూర్ణచంద్రరావు, టిడిపి సీనియర్ నాయకులు ఈడ జయ బాబు,సింహాద్రి రామోజీ,ఇస్లావత్ బాలకోటయ్య,మమ్మీనేని కృష్ణయ్య, దనేకుల సాంబశివరావు,ఉయ్యూరు వెంకట రత్నాకర్ రావు,తలగడదీవి దుర్గారావు, ఈడ నారాయణ,మంద శ్యామ్ సన్, గిరిశెట్టి ముత్తయ్య,తేజావత్ బాలాజీ,ఎస్సీ సెల్ అధ్యక్షుడు మానుకొండ రాంబాబు, 246 బూత్ కన్వీనర్ కుంచం శేఖర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు తేజవత శివ,ఎస్టీ సెల్ సెక్రెటరీ బాణావతి శివ,మైనార్టీ సెల్ సెక్రెటరీ బాబావాలి,మండే పూడి వెంకటేశ్వరరావు,మైనార్టీ సెల్ సెక్రెటరీ బాబావలి,మండే పూడి వెంకటేశ్వరరావు పాల్గొనడం జరిగింది.

**నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ప్రేమవిందు**



**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గల, రెడ్డిగూడెం గ్రామంలో ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఐటి శాఖ మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు, వితంతువులకు ప్రేమవిందు(అన్నసంతర్పణ) జరిగింది. ఈ కార్యక్రమానికి టిడిపి మండల అధ్యక్షులు జానలపాటి వేణుగోపాలరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి స్వయంగా భోజనం వడ్డించారు. అనంతరం వృద్ధుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. టిడిపి నాయకులు నాదెళ్ల చెన్నకేశవ రావు, యువ నాయకుడు బొమ్మిన కోటేశ్వరరావు ద్వారా జరిగిన ఈ ప్రేమవిందు కార్యక్రమంలో తెలుగుయువత ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు పైడిమర్ల కిరణ్ కుమార్ రెడ్డి, టిడిపి రెడ్డిగూడెం గ్రామ అధ్యక్షులు చాట్ల చందా, టిడిపి సీనియర్ నాయకులు గోగులమూడి రవీంద్ర రెడ్డి, చాట్ల అచ్చియ్య, వెంపటి రామారావు, చాట్ల అరుణ్ కుమార్, సగ్గుర్తి దుర్గారావు, అయ్యంకి కోటయ్య పాల్గొన్నారు.

**పెడన తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో..**



**పెడన, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆలోచనకు అడుగులు ముందుకు వేస్తూ అమరావతికి, విజన్ 2047కు తండ్రికి తగ్గ తనయుడిగా నారా లోకేష్ పేరు పొందారని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. ఈ మేరకు లోకేష్ జన్మదిన వేడుకలను స్థానిక పట్టణంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తల మధ్య కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణు గోపాలరావు, జడ్పీటీసీ అర్జా నగేష్ శలపాటి ప్రసాద్,యక్కల శ్యామలయ్య, శీరం ప్రసాదు, అన్నం హరి,మాజీ ఎంపీపీ కాసగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

**మదర్ థెరిస్సా ఆశ్రమంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు**



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని నున్న గ్రామంలో ఈ రోజు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఈ రోజు విజయవాడ రూరల్ మండలంలోని నున్న గ్రామంలోని మదర్ తెరిస్సా ఆశ్రమంలో దివ్యంగులకు, వృద్ధులకు,చిన్నారులతో కలసి మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు అంగరంగ వైభవంగా కేక్ కట్ చేసి,వారందరికీ ఫ్రూట్స్, పంపిణీ చేసి, అనంతరం అన్నదాన కార్యక్రమంలో అమరావతి జేఏసి, తాడికొండ నియోజకవర్గం టీడీపీ నాయకులు పులి చిన్న,మైలవరం నియోజకవర్గం ఎస్సీ కార్యదర్శి మెండెం జమలయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లోకేష్ పుట్టినరోజు సందర్భంగా మెగా వైద్య శిబిరం



**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఐటి, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినంను పురస్కరించుకొని శుక్రవారం మండల పరిధిలోని జువ్వనపూడి గ్రామంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకేష్ పుట్టినరోజు సందర్భంగా విస్తరణ వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. జవ్వనపూడి గ్రామం తో పాటు పరిసర గ్రామాల ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ మెడికల్ కళాశాల, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో పాగోలు రాజ్ సౌమిత్(మున్నా) ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం పార్టీ నాయకులు ఏర్పాటుచేసిన కేకు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి (చంటి), పార్టీ నాయకులు సూరపనేని వెంకట సత్యనారాయణ, పలువురు స్థానిక నాయకులు, పెద్దసంఖ్యలో కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**తోట్లవల్లూరులో ...**



**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన తోట్లవల్లూరులో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి ఆదేశాల మేరకు యువ నాయకులు వీరంకి వెంకట హరి పవన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం వృద్ధులకు, వికలాంగులకు అన్నదానం, దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐ టిడిపి నాయకులు వల్లూరు రమేష్, ఆకునూరి శివ, మైనారిటీ సెల్ ఇర్ఫాన్, తోట్లవల్లూరు జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తోట గోపీనాథ్, సలాం, కొండయ్య, వెలివెల్ల తరుణ్, తెలుగు యువత అధ్యక్షులు బొడ్డు నితీష్, టీడీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**వీరంకిలాకులో..**



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా మండల పరిధిలోని వీరంకిలాకు లో ఆ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వీరంకిలాకులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి లింగమనేని బాబురావు, కృష్ణాపురం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ నాదెండ్ల సుబ్రమణ్యం, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి కృష్ణాజిల్లా అధ్యక్షులు ఆముదాలపల్లి గోపాలకృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు డి.శంకరరావు, మైనేని వెంకట నరేంద్ర, యలవర్తి రాఘవేంద్రరావు, రావి మధుసూదనరావు, కొల్లిపర బాబి, చిగురుపాటి కృష్ణారావు, అబ్బాస్, మైనార్టీ సెల్ కార్యదర్శి రహీం తదితరులతోపాటు పలువురు నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు అందజేసిన ఎమ్మెల్యే**



**పామర్రు మేజర్ న్యూస్:** పామర్రు టౌన్ లోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా రోగులకు పండ్లు, రొట్టెలను స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అందజేశారు. శుక్రవారం స్థానిక పార్టీ నాయకులతో కలిసి ఆయన సామాజిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి అక్కడ రోగులను పరామర్శించి, వారికి పండ్లు, రొట్టెలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, తూర్పు కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సభ్యుడు పానుగంటి సందీప్, పార్టీ నాయకులు పరసా సుబ్రహ్మణ్యం, చాట్ల రమేష్, మంతెన రామాంజనేయులు, కేదరాశిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**మైలవరం పట్టణం టీడీపీ కార్యాలయంలో ...**



**మైలవరం, మేజర్ న్యూస్ :** రక్తదానంతో అపాయంలో ఉన్న వారి ప్రాణాలు రక్షించుటతో పాటు రక్తదానం చేసిన వారికి కూడా ఆరోగ్యవృద్ధి కలుగుతుందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, ఏపీ మానవ వనరుల అభివృద్ధి, ఐటీ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు మైలవరం పట్టణంలో, టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు లంకా లితీష్ ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరం నిర్వహించారు. యువకులు అధికసంఖ్యలో రక్తదానం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మహాదేవ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జల్లి కృష్ణను పరామర్శించారు. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నిర్వహించిన ఈ వేడుకలలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పాల్గొని కేకును కట్ చేశారు. నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తొలుత స్వర్గీయ, అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజా అవసరార్థం టీడీపీ నాయకులు వేముల బాబు ఏర్పాటు చేసిన మంచినీటి ట్యాంకరును ప్రారంభించారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**శ్రీకాకుళం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో..**



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని, ఘంటసాల శ్రీకాకుళంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యా ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర తెలుగు యువత నాయకులు, ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) శ్రీకాకుళం టీడీపీ అధ్యక్షులు దాసం రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఘంటసాల మండల తెలుగుదేశం అధ్యక్షులు తుమ్మల చౌదరీ బాబు, కూటమి నేతలు కేక్ కట్ చేసి, లోకేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డీసీ చైర్మన్ అయినపూడి భాను ప్రకాష్, ఘంటసాల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అత్తలూరి గోపీచంద్, సర్పంచ్ ముప్పానేని రవిప్రసాద్, కాకుమాను రంగారావు, దోనేపూడి శ్రీనివాసరావు (బుజ్జి), ఉప సర్పంచ్ శీలం శ్రీనివాస్, తాడేపల్లి ఉప సర్పంచ్ కొడాలి లక్ష్మణ్, బుజ్జీ కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**అవనిగడ్డలో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు**



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను తెలుగు దేశం నేతలు ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం స్థానిక రాజీవ్ గాంధీ సెంటర్లో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే తనయుడు యువ నాయకుడు మండల వెంకట్రాం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రానికి పెట్టుబడుల సాధనకు నారా లోకేష్ విస్తృత కృషి చేస్తున్నారని, రాష్ట్ర ప్రగతికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. అనంతరం మండల తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసిన భారీ కేకలు చిట్టిబాబు, వెంకట్రామ్ లు కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. కూటమి నాయకులు, కార్యకర్తలు నినాదాల ద్వారా నారా లోకేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

**విక్కుర్తి కార్యాలయంలో...**



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం విక్కుర్తి రాంబాబు ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి, ఒకరికొకరు తినిపించుకుంటూ లోకేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, పులిగడ్డ చంద్ర, బర్మా శ్రీను, రేపల్లె ప్రతాప్, రేపల్లె ముసలయ్య, బర్మా బుజ్జి, భూపతి నాంచారయ్య, రేపల్లె ఈశ్వరరావు, పున్నయ్య చౌదరీ, వి.స.ర్ యువసేన తదితరులు పాల్గొన్నారు.

**నిరుపేదలకు ఆహార పొట్లాలు పంపిణీ**

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజును పురస్కరించుకుని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ఏఎంసీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మండలి రామమోహనరావు, బండే రాఘవ,కొల్లూరి ఇమ్మానియేలు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**భగవంతుని ఆశీస్సులతో ప్రజాసేవలో నారా లోకేష్ మరింత ముందుకు వెళ్లాలి**

**బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పి. వి. ఫణి కుమార్**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, పి. వి. ఫణి కుమార్ ఆధ్వర్యంలో నగరంలోని పలు దేవాలయాల్లో మంత్రి నారా లోకేష్ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామలింగేశ్వర స్వామి ఆలయ ఈవో, సమ్మెట ఆంజనేయస్వామి, ఆలయ మాజీ చైర్మన్, దేసు సుబ్రహ్మణ్యేశ్వర రావు, బ్రాహ్మణ సంఘం నాయకుడు, నిమ్మగడ్డ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

**చిక్కవరంలో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు**



**గన్నవరం, జనవరి 23, మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లా గన్నవరం మండలం చిక్కవరం గ్రామంలో తెలు గుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యా ఐటీమానవ వనరుల అభి వృద్ధి శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిక్కవరం గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో కేక్ కట్ చేసి మంత్రి నారా లోకేష్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మలింగాయ చెరువు నీటి సంఘం అధ్యక్షుడు రామకృష్ణ, వడ్డ చెరువు నీటి సంఘం అధ్యక్షుడు పాండురంగ రావు, గ్రామ టీడీపీ పార్టీ కార్యదర్శి నళిని, గంటా పాములు, నువ్వుల సురేశ్‌తో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మంత్రి సేవలు రాష్ట్ర అభివృద్ధికి మరింత తోడ్పడాలని ఆకాంక్షిస్తూ పార్టీ శ్రేణులు తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

**నున్న గ్రామంలోని మదర్ తెరిస్సా ఆశ్రమంలో..**



విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి శాఖ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు నున్న గ్రామంలోని మదర్ తెరిస్సా ఆశ్రమంలో అంబాపురం సర్పంచి గండికోట సీతయ్య, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మండల రాజేష్, టీడీపీ సీనియర్ నాయకుడు చిలుకూరి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మ దిన వేడుకలలో పెద్ద కేకును కట్ చేసి మదర్ తెరిస్సా ఆశ్రమంలోని వృద్ధులకు,దివ్యాంగులకు, చిన్నారులకు,ఉదయం టిఫిన్, పండ్లను, ఫలహారాలు, కేకును పంపిణీ చేసి మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. తాతకు తగ్గ మనవడిలాగా తండ్రికి తగ్గ తనయుడిలాగా రాష్ట్ర అభివృద్ధిలో విద్య, ఐటీ రంగాలలో విప్లవాత్మకమైన మార్పులను చేస్తూ రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నడిపించడానికి ఎంతగానో కృషి చేస్తున్న మంత్రి నారా లోకేష్ కి అంబాపురం సర్పంచ్ సీతయ్య జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పాదయాత్ర కాదు పొర్లు దండాలు పెట్టినా జగన్ అధికారంలోకి రాడు.

**లోకేష్ జన్మదిన వేడుకల్లో జగన్‌పై మంత్రి కొల్లు రవీంద్ర ఘాటు వ్యాఖ్యలు**

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పాదయాత్ర కాదు రాష్ట్రం మొత్తం పొర్లు దండాలు పెట్టినా రాష్ట్ర ప్రజలు జగన్ ని ఆదరించే స్థితిలో లేరని రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం రాత్రి స్థానిక రాజీవ్ గాంధీ సెంటర్‌లో నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. జగన్మోహన్ రెడ్డి మళ్లీ పాదయాత్ర చేస్తానని ప్రకటించడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు ఇప్పటికే జగన్ పాలనను తిరస్కరించి తరిమికొట్టారని, ఇప్పుడు ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన నాయకుడిగా మారారని



అన్నారు. గత పాలనలో కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టే రాజకీయాలు చేసి రాష్ట్రాన్ని వెనక్కి నెట్టారని ఆరోపించారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ సహా అనేక అభివృద్ధి పనుల ఘనతను తనదేనని జగన్ చెప్పుకోవడం హాస్యాస్పదమని మంత్రి కొల్లు రవీంద్ర ఎద్దేవా చేశారు. అభివృద్ధి అంటే కేవలం శిలాఫలకాలు కాదని, ప్రజల జీవితాల్లో మార్పు రావాలని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో సక్రమమైన పాలన సాగుతోందని, ప్రజల జీవన విధానాల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దావోస్ వెళ్లి రాష్ట్రానికి భారీ పరిశ్రమలను తీసుకొస్తున్నారని, దాని ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. పరిశ్రమలు వస్తే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కృష్ణా జిల్లాలో తెలుగుదేశం పార్టీని వన్‌సైడ్‌గా గెలిపించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని పిలుపునిచ్చారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి సేవ చేస్తుంటే, వైసీపీ నేతలు మాత్రం హింసా రాజకీయాలతో ప్రజల రక్తాన్ని రోడ్లపై పారిస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు. నారా లోకేష్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతోందని, ప్రజల కోసం నిరంతరం అందుబాటులో ఉండే నాయకుడిగా ఆయన నిలుస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని అవనిగడ్డ పట్టణంలో టిడిపి శ్రేణులు భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. పార్టీ జెండాలతో పట్టణం మార్మోగగా, సభ అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర మత్స్యకార నాయకులు లకనం నాగాంజనేయులు, టీడీపీ నాగాయలంక మండల అధ్యక్షులు మెండు లక్ష్మణరావు, మోపిదేవి మండల అధ్యక్షులు నడకుడిటి జనార్ధనరావు, చల్లపల్లి మండల అధ్యక్షులు మోర్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధిని దెబ్బ కొట్టే కొత్త చట్టాన్ని వ్యతిరేకించండి

**మొవ్వ మేజర్ న్యూస్:**మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని, జి రాంజీ బిల్లును వెనక్కి తీసుకోవాలని, రెండు పూటలా పని విధానం ఎత్తివేయాలని, పథకానికి మహాత్మా గాంధీ పేరు కొనసాగించాలని, రాష్ట్రాలపై భారాలు వేయకుండా కేంద్రమే గతంలో లాగా 90% నిధులు విడుదల చేయాలని,కోరుతూ సిపిఎం పార్టీ కృష్ణాజిల్లా కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మండల పరిధిలోని చినముత్తేవి గ్రామంలో శుక్రవారం ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శీలం. నారాయణరావు, ఉపాధి కార్మికులు చోరగుడి అమృతం, మట్టా జ్యోతి, కొడాలి ఉమామహేశ్వరి, మరియమ్మ, చీలి ఏసుపాదం, రాము, డెక్క శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఎస్ఐను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్



**విస్సన్నపేట మేజర్ న్యూస్ :** విసన్నపేట నూతన సబ్ ఇన్స్పెక్టర్గా వచ్చిన అర్జున్ రాజును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన విసన్నపేట సర్పంచ్ సాధుపాటి నాగ మల్లీశ్వరి, వైసీపీ నాయకులు కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మండల పరిషత్ కార్యాలయం వద్ద ఓటరు ప్రతిజ్ఞ

**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం పెదపారుపూడి మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రతిజ్ఞ చేశారు. ఎండిఓ జె.విమాదేవి ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని ఓటరు ప్రతిజ్ఞను చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని అన్ని కార్యాలయాల్లోనూ, పాఠశాలలోను శుక్రవారం ఈ ప్రతిజ్ఞ నిర్వహించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**పామర్రు మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రులలో చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా శుక్రవారం అందజేశారు. తోట్లవల్లూరు మండలం దేవరపల్లి గ్రామానికి చెందిన కళ్ళం కరుణ రెడ్డికి రూ. 1.25లక్షలు, కొండా లిఖిత్ రెడ్డికి 42,461 రూపాయలు, చాగంటిపాడు గ్రామానికి చెందిన జొన్నల పద్మ కు 37,292 రూపాయల వంతున మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు పామర్రు లో ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు కృష్ణాడెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పార్టీ నాయకులు పరసా సుబ్రహ్మణ్యం, మంతెన రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంకి స్వాగతం పలికిన ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు మేజర్ న్యూస్:** దావోస్‌లో నాలుగు రోజుల పాటు జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులలో పాల్గొని రాష్ట్రానికి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పామర్రు శాసనసభ్యులు, ఎపి లెజిస్లేచర్ ఎస్సీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ వర్ల కుమార్ రాజా స్వాగతం పలికారు. శుక్రవారం ఉదయం గన్నవరం విమానాశ్రయంలో మంత్రులు, సహచర ఎమ్మె ల్యేలు, అధికారులతో కలిసి కుమార్ రాజా ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్రంలో పెట్టుబడులే లక్ష్యంగా దావోస్ లో జరిగిన సదస్సులలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొని రాష్ట్రానికి పలు సంస్థలను ఆకర్షించడం ద్వారా వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకున్నారని ఈ సందర్భంగా కుమార్ రాజా పేర్కొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శుక్రవారం స్థానిక డి ఎం హెచ్ ఓ కార్యాలయం ప్రాంగణంలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో సిబ్బందితో కలిసి డియంహెచ్ఓ సామూహికంగా, ఓటర్ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఓటు మన హక్కు మన బాధ్యత అని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి ఓటరుగా నమోదు జరిగేటట్లుగా ప్రచారం చేయవలసిన బాధ్యత మనందరి భుజస్కంధాలపై ఉందని, ఓటు హక్కు పై అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా డిఎంహెచ్వో తెలిపారు. కార్యక్రమంలో ఏ.వో, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీసాయి విద్యానికేతన్‌లో ఘనంగా నేతాజీ జయంతి

**గుడ్లవల్లేరు జనవరి 23 మేజర్ న్యూస్:** భయమెరుగని నాయకత్వ పటిమకు ప్రతీకగా నిలిచే నేతాజీ జయంతిని గుడ్లవల్లేరు శ్రీసాయి విద్యానికేతన్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీసాయి విద్యా నికేతన్ కరస్పాండెంట్ సింగంశెట్టి ఆదినారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సింగంశెట్టి ఆదినారాయణ మాట్లాడుతూ నేతాజీ జయంతిని యావత్ దేశం పరాక్రమ్ దివస్‌గా జరుపుకుంటోందని, నేతాజీ భవిష్యత్ తరాలకు స్ఫూర్తి అని పేర్కొన్నారు. అనంతరం మిఠాయిలు పండ్లు పంపిణీ చేసారు.

# ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగపర్చుకోండి



**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలను పశుపోషకులు సద్వినియోగపరచుకోవాలని ఆ శాఖ గుడ్లవల్లేరు డిప్యూటీ డైరెక్టర్ డా.సిహెచ్. శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండల పరిధిలోని యలమర్రు గ్రామంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించి రైతులకు, పశుపోషకులకు పలు సూచనలు అందిం చారు. ఈ వైద్య శిబిరాలలో ఉచితంగా పశువులకు వైద్య పరీక్ష లు నిర్వహించడంతోపాటు, మందులను కూడా అందిస్తున్నా మని, అలాగే రైతులకు మినరల్ మిక్చర్ కూడా ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. అంతేకాక దూడలకు, గొర్రెలకు నట్టల నివారణ మందులు కూడా ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క పశువుల యజమాని ఈ అవకాశాలను వినియోగించుకుని తమ పశువులకు అవసరమైన వ్యాధి నిర్ధారణ పరీక్షలతో పాటు చికిత్సలు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈనెల 31వ తేదీ వరకు నిర్ణయించిన గ్రామాలలో ఈ వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. పశుసంవర్ధక శాఖ స్థానిక సహాయ సంచాలకులు డాక్టర్ జి.వి. నరసింహారావు ఆధ్వర్యంలో డాక్టర్ వనిత, డాక్టర్ రామలక్ష్మి, పశుసంవర్ధక శాఖ సిబ్బంది ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ శిబిరంలో గర్భకోశ వ్యా ధులకు సంబంధించి 21 పశువులకు వైద్య సహాయం అందజేశారు. అలాగే 15 దూడలకు, వంద గొర్రెలకు ఉచితంగా నట్టల నివారణ మందును పంపిణీ చేశారు.

## పారదర్శకంగా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు మేజర్ న్యూస్ :** "ప్రగతి పథంలో పామర్రు ప్రజల సమస్యల పరిష్కార వేదిక" పేరుతో చేపట్టిన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా అభ్యర్థనలు స్వీకరించి, పారదర్శకంగా పరిష్కారాలు కల్పించడమే లక్ష్యమని పామర్రు శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా తెలిపారు. పామర్రు లోని బిఫోర్ కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన పలు సమస్యలపై ఆయన వెంటనే స్పందించారు. పామర్రు టౌన్ మూల మలుపులలోని రోడ్డు సమస్యను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి 3 రోజులలోగా సిసి రోడ్డు శంకుస్థాపన చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన బ్రహ్మాండమైన మెజారిటీ మాండేట్‌ను గౌరవంగా స్వీకరించి, ఆ విశ్వాసానికి తగ్గట్లుగా బాధ్యతాయుత పరిపాలన అందించడం తన ధ్యేయమని పేర్కొన్నారు. ప్రజా దర్బార్‌లో మొత్తం 21 సమస్యలు నమోదు కాగా, వాటిలో 7 సమస్యలకు అక్కడికక్కడే తక్షణ పరిష్కారాలు అందించారు. మిగలిన అర్జీలను సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు ప్రారంభించినట్టు తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తోపాటు జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, తూర్పు కృష్ణాడెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, వివిధ శాఖల అధికారులు, సివిఎపి టీమ్, పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఐను మర్యాద పూర్వకంగా కలిసిన బీఎస్పీ నేతలు



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఘంటసాల పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన వేమన చందనను బీఎస్పీ కృష్ణా జిల్లా అధ్యక్షులు గుంటూరు నాగేశ్వర రావు, ఘంటసాల మండలం బీఎస్పీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. మండలం అధ్యక్షులు కంచర్ల మురళి మోహన్, బంద్రపల్లి ఏసుపాదం, బంద్రపల్లి ప్రభాకర్, కొడాలి చంద్రశేఖర్, జుజ్జువరపు బాబ్జి, కట్టా వెంకటేశ్వరరావు, నాదెళ్ల వెంకటేశ్వరరావు, దేవరపల్లి డేవిడ్ రాజు, చుట్టూరి వేంకటేశ్వరరావు, కొమ్ముకూరి విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైకు శుభాకాంక్షలు తెలిపిన ఏఎంసీ చైర్మన్



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఘంటసాల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వేమన చందనను ఘంటసాల ఏఎంసీ చైర్మన్ తోట మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందించారు. ఎండకుదురు ఎంపీటీసీ సిద్దినేని కుమార్ రాజా లంకపల్లి పిఎసిఎస్ చైర్ పర్సన్ యనమల నాగేశ్వరరావు, శ్రీకాకుళం డిస్ట్రిబ్యూషన్ వైస్ చైర్మన్ సగ్గున రాంబాబు జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు కోళ్లపల్లి వెంకట్ కిరణ్, సుగ్గున పవన్ ప్రధాన కార్యదర్శి యార్ల శ్రీకాంత్, కొత్తపల్లి లక్ష్మి పెరుమాళ్ళు ఏనుగు పాండు రంగా రావు సిద్దినేని వి వి స్ రామాంజనేయులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీకాకుళంలో 27వ వార్షిక కల్యాణ మహోత్సవాలు

### అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించిన కూటమి నేతలు



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 27వ వార్షిక కల్యాణ మహోత్సవాల సందర్భంగా అన్నసమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవాన్ని శ పుల్లేటికూరి అప్పారావు సూర్యకుమారి దంపతులు నిర్వహించారు. అన్నసమారాధన కార్యక్రమాన్ని ఘంటసాల మండల టీడీపీ అధ్యక్షులు తుమ్మల చౌదరీ బాబు, ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), సర్పంచ్ ముప్పానేని రవి ప్రసాద్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అత్తలూరి గోపిచంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శీలం శ్రీనివాస్, తాడేపల్లి ఉప సర్పంచ్ కొడాలి లక్ష్మణ్, గ్రామ టీడీపీ అధ్యక్షులు దాసం రామకృష్ణ, జీళ్ళ శ్రీనివాస్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ మండల అధ్యక్షునిగా మురళీ మోహన్



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి బీఎస్పీతోనే సాధ్యమని బీఎస్పీ కృష్ణాజిల్లా అధ్యక్షులు గుంటూరు నాగేశ్వరరావు అన్నారు. ఘంటసాల మండలం కొడాలి గ్రామంలోని పార్టీ కార్యాలయంలో బీఎస్పీ ఘంటసాల మండల అధ్యక్షుని ఎన్నిక గురువారం నిర్వహించారు. చినకళ్లేపల్లి గ్రామానికి చెందిన కంచర్ల మురళీ మోహన్ ను ఘంటసాల మండల అధ్యక్షునిగా ఎన్నుకోవడంతో జిల్లా పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు నియామక పత్రాన్ని అందించి సత్కరించారు. ఘంటసాల మండలంలో బీఎస్పీ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ పార్టీ ఆదేశాలకు అనుగుణంగా నడుచుకోవాలని నూతన అధ్యక్షునికి నాగేశ్వరరావు సూచించారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి తనవంతు పాటుపడతానని మురళీ మోహన్ తెలియజేశారు. బీఎస్పీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్యదేవుని బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికల ఆవిష్కరించిన ఎంఎల్ఏ వెనిగండ్ల



**గుడ్లవల్లేరు జనవరి 23 మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రెండో అన్నవరంగా ప్రసిద్ధిగాంచిన గుడ్లవల్లేరు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామివారి దేవస్థానం బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను గుడివాడ ఎంఎల్ఏ వెనిగండ్ల రాము, ఎపి గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు లు శుక్రవారం ఆవిష్కరించారు. జనవరి 28 బుధవారం నుండి ఫిబ్రవరి 02 సోమవారం వరకు జరుగనున్న సత్యదేవుని బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో గుడ్లవల్లేరు ఎఎంసి ఛైర్మన్ పొట్లూరి రవికుమార్, మాజీ ఎఎంసి ఛైర్మన్ వల్లభనేని వెంకట్రావు, శ్రీకొండలమ్మ ఆలయ ఛైర్మన్ ఈడే మోహన్, టిడిపి నాయకులు పోలవరపు వెంకట్రావు, చాపరాల రాజేశ్వరరావు, పెన్నేరు రమేష్, అబ్దుల్ సత్తార్, ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ రవీంద్ర, సభ్యులు మురాల నరేష్, భక్త బృందం బాకీ నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మంలో వసంత పంచమికి చాలా ప్రాధాన్యత ఉంది

## బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పి.వి.ఫణి కుమార్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి, ఎన్ సి హెచ్ నరసింహులు ఆధ్వర్యంలో వాసుదేవా గోశాలలో శుక్రవారం వసంత పంచమి వేడుకలు నిర్వహించి, గోశాలలోని గోవులకు వైద్య పరీక్షలు నిర్వహించి, వ్యాధులు రాకుండా వ్యాక్సిన్ లు వెయ్యడం, గోవులకు సంబంధించిన మందులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ..హిందూ ధర్మంలో వసంత పంచమికి చాలా ప్రాధాన్యత ఉంది అని, ఈ వసంత పంచమి నాడు దేవాలయాలు, నివాసాలు, విద్యాలయాల్లోనూ ప్రత్యేక పూజలు నిర్వహించి, చదువుల తల్లి సరస్వతి దేవిని ప్రత్యేకంగా కొలిచి చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేయించుతారు. ముఖ్యంగా గోమాతలో సకల దేవతలు ఉండి ఆ గోమాతను పూజిస్తే సకల దేవతలను పూజించినట్లే అని మన పురాణాలు చెబుతున్నాయని, అందులో భాగంగా హిందూ సాంప్రదాయం ప్రకారం గోవులను పూజించాలి అనే మంచి ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ అధికారులను వసంత పంచమి రోజున గోశాలలకు వెళ్లి గోపూజ చేసి, అక్కడ గోవులకు కావలసిన వైద్య సదుపాయాలు అందించవలసిందిగా ప్రభుత్వం సూచించిన విధంగా ఈ రోజున వాసుదేవా గోశాలలో వసంత పంచమి వేడుకలు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించి, గో పూజ చేసి, గోశాలలోని గోవులకు వ్యాక్సిన్లు వేసి మందులు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి,డాక్టర్ ఎన్ సి హెచ్ నరసింహులు మాట్లాడుతూ,,జంతు సంరక్షణ కోసం ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టిందని అన్నారు. ఆవు భూమిపై అత్యంత మంచి జంతువులలో ఒకటి అని, ఆవు పాలు చాలా ఆరోగ్యకరమైన, పోషకమైన ఆహారం ఇస్తుంది అన్నారు..వాసుదేవ గోశాలలో వివిధ జాతులకు సంబంధించిన గోవులు ఉన్నాయని, వాటి సంరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను గో సంఘం నిర్వాహకులకు తెలిపి సూచనలు చేయడం జరిగింది అన్నారు..ముఖ్యంగా వాసుదేవా గో సంఘం నిర్వాహకుడు పల్లపాటి సుబ్రహ్మణ్యం గోవుల పట్ల చూపిస్తున్న శ్రద్ధ మరువలేనిది అన్నారు..ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్, ఎల్. నాగేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ అధికారులు, వి. మధుబాబు, దీపక్ దానియేల్, పంచకర్ల విష్ణువర్ధన్ రావు,గో ప్రేమికులు జన్ను వెంకట గణేష్, పల్లపాటి అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

# వసంత పంచమి సందర్భంగా పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసాలు




**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** విద్యకు అధిష్ఠాత్రి దేవత అయిన సరస్వతి దేవి ఆశీస్సులు పొందే వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని అవనిగడ్డలోని పలు పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో ఓం నమః శివాయ, అమ్మ అ ఆ వంటి తొలి అక్షరాలు రాయిస్తూ విద్యాభ్యాసానికి శుభారంభం చేశారు. ప్రధానంగా స్థానిక విజ్ఞాన విహార పాఠశాల ప్రాంగణంలోని సరస్వతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు నాగ సూర్య తేజ అనంతరం 50 మంది చిన్నారులకు తల్లిదండ్రుల సమక్షంలో అక్షరాభ్యాసం చేయించారు. శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో కరస్పాండెంట్ పండ్రాజు లంకమ్మ ప్రసాద్ నేతృత్వంలో పురోహితులు దీవి నరసింహామూర్తి పెనుమూడి బాలకృష్ణ తాడేపల్లి సూర్య కిరణ్ లు సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి 65 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఉపాధ్యాయులు చిన్నారులకు విద్య ప్రాముఖ్యతను వివరిస్తూ ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ పిల్లలకు విద్యాభ్యాసం శుభంగా సాగాలని ప్రార్థించారు. చిన్నారుల ముఖాల్లో కనిపించిన ఆనందం, ఉత్సాహం ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని, వసంత పంచమి రోజున అక్షరాభ్యాసం చేయడం ఎంతో శుభప్రదమని పాఠశాల నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ తరహా కార్యక్రమాలు పిల్లల్లో విద్యపై ఆసక్తి పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని వారు అభిప్రాయపడ్డారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ పోరాట ప్రతిభ ప్రతి ఒక్కరికి ఆదర్శం



**మైలవరం,మేజర్ న్యూస్ :** నేతాజీ సుభాష్ చంద్రబోస్ పోరాట ప్రతిభ ప్రతి ఒక్కరికి ఆదర్శం అని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.బి. రమేష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్.యూనిట్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ 'ఆజాద్ హిందూ ఫౌజ్' అనే సంస్థను ఏర్పాటు చేసి బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. బ్రిటీష్ వారి నుండి భారతదేశానికి విముక్తి కలగాలంటే శాంతి, అహింస మార్గాలే కాదు సాయుధ పోరాటం కూడా చేయాలని అప్పుడే మనకు స్వాతంత్ర్యం వస్తుందని బలంగా నమ్మిన వ్యక్తి అని అలాగే ఆంగ్లేయుల చెర నుండి భారతదేశాన్ని సైనికరీతిన పోరాడి స్వాతంత్ర్యం సంపాదించాలనే ఉద్దేశంతో భారతీయులను సైనికులుగా తీర్చిదిద్దిన స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. అనంతరం సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కళాశాల జాతీయ సేవా పథకం అధికారి డా.బి.శివ హరి ప్రసాద్,.ఎస్.ఉమామహేశ్వర రెడ్డి, యన్.సి.సి కోఆర్డినేటర్ ఆర్. పవిత్ర, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోంది



**కోడూరు మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని అవనిగడ్డ నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. శుక్రవారం కోడూరు పీఏసీఎస్ కార్యాలయంలో రైతులకు మూడు శాతం రిబేట్ లబ్ధి పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా మండలి వెంకట్రామ్ విచ్చేసి రైతులకు బ్యాంకు ఖాతాల్లో రిబేట్ జమ పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ పరిధిలోని రైతుల్లో 2023-24 సీజన్ రుణాలు చెల్లించిన రైతులు 741మందికి ప్రభుత్వం రూ.13,46,244లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సొసైటీ ద్వారా గత ఖరీఫ్ సీజనులో అత్యధికముగా 467మంది రైతుల నుంచి 27,688.6 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు రూ.6,61,31,003లు చెల్లించినట్లు వివరించారు. ప్రకృతి విపత్తు సమయంలోను ఈ సొసైటీ ద్వారా ప్రభుత్వ అధికారులు రైతులకు అండగా నిలిచారని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతులకు అనుకూలంగా పరిపాలన సాగిస్తోందని తెలిపారు. రైతు శ్రేయస్సు ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అనంతరం సొసైటీ సభ్య రైతులు తాతా వెంకటస్వామి, దేవనబోయిన భావన్నారాయణ, సింగం సుబ్రహ్మణ్యం, అద్దంకి నాగేశ్వరరావు ఇటీవల మృతి చెందగా వారి మట్టి ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు సొసైటీ ఆధ్వర్యంలో రూ.10వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని వెంకట్రామ్ చేతులమీదుగా అందచేశారు. సొసైటీ ఛైర్మన్ పూతబోయిన కరుణ కుమార్, సీఈఓ అర్జా నగరాయలు, పర్చస్లు పూతబోయిన శ్రీనివాసరావు, మల్లా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పీసీ ఛైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు మర్రె గంగయ్య, జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, లింగారెడ్డిపాలెం సొసైటీ ఛైర్మన్ కోట సుబ్బారావు, మాజీ ఎంపీపీలు మాచర్ల భీమయ్య, పెద్ది భాస్కరరావు, ఏఎంసీ డైరెక్టర్లు మంగలగిరి శ్రీనివాసరావు, జరుగు ఆదినారాయణ, మాజీ ఎంపీటీసీ బడే వీరబాబు, నాయకులు పూతబోయిన సీతారత్న సాయిబాబు, బడే వీర వెంకటేశ్వరరావు, కాగిత రామారావు, తోట రాంబాబు, బడే హనుమంతరావు, నాగం బాపయ్య, బచ్చు పూర్ణచంద్రరావు, పెద్ది బాబూరావు, పిల్లి మల్లి, సుబ్బయ్య, శ్రీను పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఉద్యోగులు ప్రతిజ్ఞ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జనవరి 25వ తేదీన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శుక్రవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపు మందిరంలో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్తో కలిసి భారతదేశ పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో..అంటూ ఉద్యోగుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం జనవరి 25న దేశవ్యాప్తంగా నిర్వహించబడుతుందన్నారు. ఓటరు నమోదు, ముఖ్యంగా యువతను ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యం చేయడం దీని ప్రధాన ఉద్దేశం అని,నా భారత్, నా ఓటు మై ఇండియా, మై ఓట్ అనే నేపథ్యంతో, స్వేచ్ఛాయుతమైన ఎన్నికలలో ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలనే స్ఫూర్తిని ఇది కలిగిస్తుందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. జనవరి 25న ఆదివారం సెలవు దినం కావడంతో ముందుగానే నేడు ఉద్యోగుల చేత ప్రతిజ్ఞ చేయించినట్లు డిఆర్ఓ కే చంద్రశేఖరరావు ఈ సందర్భంగా వివరించారు. ప్రతిజ్ఞ కార్యక్రమంలో గుడివాడ ఆర్డిఓ జీ బాలసుబ్రహ్మణ్యం, ఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ పరిపాలనాధికారి రాధిక తదితర ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి



**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** ప్రపంచ దేశాలలో భారతదేశం కీర్తి పెరగడానికి విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ముందుకు రావాలని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు. శుక్రవారం చేవేంద్ర జిల్లా పరిషత్ హై స్కూల్లో జాతీయ క్రీడాకారుల సమక్షంలో స్కూలు విద్యార్థులకు క్రీడా పరికరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన లంకిశెట్టి మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదని, పెడన నియోజకవర్గం చిన్న గొల్లపాలెం లో పుట్టి ఐఏఎస్ కు అర్హుడైన ముత్యాల రాజు నేటి విద్యార్థులకు ఆదర్శప్రాయం అని బాలాజీ అన్నారు. ప్రతి విద్యార్థి నైతిక విలువలతో చదివి ఎదగాలని సమాజానికి మూల స్తంభాలుగా విద్యార్థులు ఉండాలని బాలాజీ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పుట్టిన ఆణిముత్యాలు వంటి విద్యార్థులు దేశ స్థాయిలో కీలకపాత్రలో ఉన్నారని బాలాజీ అన్నారు. జాతీయ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు ప్రభు పెడన నియోజకవర్గం కప్పలదొడ్డి గ్రామంలో జన్మించటం అదృష్టమని బాలాజీ అన్నారు. జాతి స్థాయిలో రాష్ట్ర స్థాయిలో బాల్ బ్యాడ్మింటన్ లో గుర్తింపు పొందిన పోలీస్ అధికారులు కే. ప్రసాద్, మాదిరెడ్డి కుమార్ బాబు, కే. కృష్ణమూర్తి పోతేపల్లి జనసేన పార్టీ ఇన్చార్జ్ తోట రాజేష్ తదితరులు ప్రసంగించారు. స్కూల్ ప్రధానోపాధ్యాయులు కటకం పాండురంగారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పదిమంది విద్యార్థులకు క్రీడా పరికరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య పోరాటంలో సుభాష్ చంద్రబోస్ పోరాటం మరువలేనిదని ఎమ్మెల్యే తనయుడు మండలి వెంకట్రామ్ అన్నారు. శుక్రవారం స్థానిక వంతెన సెంటర్లో ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వర్గీయమండలి, సుభాష్ చంద్రబోస్ ల విగ్రహాలకు మండలి వెంకట్రామ్, శత జయంతి కమిటీల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు మండలి అభిమానులు పాల్గొన్నారు

### బెంగాల్లో సుభాష్ చంద్రబోస్కు ఎమ్మెల్యే మండలి ఘన నివాళి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పశ్చిమ బెంగాల్ పర్యటనలో ఉన్న అవనిగడ్డ ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ శుక్రవారం బారక్ పూర్ నగరంలో బెంగాల్ వీర కుమారుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆంగ్లేయులకు వ్యతిరేకంగా జరిగిన తొలి ఘట్టం 1857 మార్చిలో జరిగిన సిపాయిల తిరుగుబాటులో బ్రిటిష్ అధికారిపై మొదటి తూటాను పేల్చిన స్వాతంత్ర్య సమర యోధుడు, 34వ భారత పదాతిదళం (బెంగాల్ నేటివ్ ఇన్ఫాంటి-బారక్ పూర్)కు చెందిన మొదటి అమరవీరుడు సిపాయి మంగళ్ పాండే ఘాట్ సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో కనులవిందుగా వసంత పంచమి అక్షరాభ్యాసం వేడుకలు





**కృష్ణలంక మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ చైతన్య కృష్ణలంక శాఖలో వసంత పంచమి సందర్భంగా సరస్వతిదేవి పూజ నిర్వహించి, చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించి, విద్యార్థులకు సరస్వతి దేవి ఔనత్యాన్ని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి మాట్లాడుతూ "జ్ఞానశక్తికి అదిష్టాన దేవత-జ్ఞాన స్వరూపిణి ", జ్ఞాన వివేక దూరదర్శిత్వ, బుద్ధిమత్తత, విచార, శీలం, సత్వరజస్థమో గుణాలకు ప్రతీక, సాత్వికమూర్తి, అహింసకు అధినాయిక సరస్వతిదేవి సరః అంటే కాంతి... కాంతినిచ్చేది కనుక సరస్వతి.. అజ్ఞాన తిమిరాంధకారాన్ని దూరం చేసి విజ్ఞాన కాంతి కిరణ పుంజాన్ని వెదజల్లే దేవత సరస్వతీ. శాస్త్రం, కళలు, విజ్ఞానం, హస్తకళలు మొదలైనవి చదువుల తల్లి అంశాలుగా పెద్దలు భావిస్తారు అన్నారు. సృజనాత్మక శక్తికీ స్ఫూర్తికీ సంకేతంగా చెప్పడం మనసంప్రదాయం అని, సరస్వతి శబ్దానికి ప్రవాహం అశ అర్ధం ఉంది ప్రవాహం చైతన్యానికి ప్రతీక అన్నారు. సరస్వతి దేవి అనుగ్రహం వలన మనమందరం సమగ్ర జ్ఞానంతో ఎదగగలమని ఉద్ఘాటించారు. పాఠశాలలో సరస్వతీ పూజ నిర్వహించి, చిన్న పిల్లల ఉజ్వల భవితకు శ్రీకారం వేస్తూ శ్రీ చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయవంతంగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈజియం యం.మురళి కృష్ణ, ఆర్ఐ జె.రాజేష్ బాబు, ఇన్ చార్జ్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు.

# ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

### పెద్ద ఎత్తున పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

**గన్నవరం, జనవరి 23, మేజర్ న్యూస్ :** గన్నవరం టీడీపీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులతో కలిసి ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు కేక్ కట్ చేసి మంత్రి నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల కోసం సామూహిక భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 3 వేల మందికి బోజన ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకలకు పెద్ద ఎత్తున కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు. అనంతరం రూ.46 లక్షల 61,221 విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కలను 99 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ 43 ఏళ్ల వయస్సులోనే యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పన లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ దావోస్‌లో పర్యటిస్తున్నారని, జన్మదినం నాడుకూడా రాష్ట్ర ప్రయోజనాల కోసం విదేశీ పర్యటనలో ఉన్నారని పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్న ఎన్టీఆర్ విగ్రహాన్ని త్వరలోనే మంత్రి నారా లోకేష్‌తో కలిసి ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ కుటుంబంతో తమ కుటుంబానికి అనుబంధం ఉందని చెప్పారు. మంగళగిరి నియోజకవర్గంలో 91,413 ఓట్ల భారీ మెజారిటీతో నారా లోకేష్ విజయం సాధించారని, తెలుగుదేశం పార్టీ గతంలో గెలవని నియోజకవర్గం నుంచే గెలిచి చూపించారని అన్నారు. యువగళం పాదయాత్ర అనంతరం నారా లోకేష్‌లో



నాయకత్వంలో స్పష్టమైన మార్పు కనిపించిందని వ్యాఖ్యానించారు. పాదయాత్ర చేస్తాను అంటున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తన పాదయాత్ర ను అమరావతి నుంచే ప్రారంభించాలని సూచించారు. నారా లోకేష్ రాష్ట్రానికి గూగుల్ వంటి అంతర్జాతీయ కంపెనీలను తీసుకువచ్చారని పేర్కొన్నారు. గత ఐదేళ్ల పరిపాలనలో జగన్మోహనరెడ్డి రాష్ట్ర అభివృద్ధికి ఏమి చేశారో చెప్పగలరా అంటూ నిలదీశారు. నారా లోకేష్‌తో కూడా జగన్మోహనరెడ్డి పోటీ పడలేదని విమర్శించారు. గతంలో జగన్మోహనరెడ్డి తన ఫోటోతో పాస్‌బుక్స్ ఇచ్చారని, ప్రస్తుతం ప్రభుత్వం ప్రభుత్వ రాజముద్రతో పాస్‌బుక్స్ అందిస్తోందని తెలిపారు. తాను ప్రతి క్షణం గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి కోసమే పని చేస్తున్నానని ఎమ్మెల్యే యార్లగడ్డ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కానుమోలు హైస్కూల్‌లో వసంత పంచమి వేడుకలు



**హనుమాన్ జంక్షన్, జనవరి 23, మేజర్ న్యూస్ :** విద్యకు అధిష్ఠాత్రి అయిన శ్రీ సరస్వతి దేవి ఆశీస్సులతో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ వసంత పంచమి పర్వదినాన్ని బాపులపాడు మండలం కానుమోలు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగి, లయన్ కళ్ళేపల్లి నారాయణరావు, లక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో గతంలో వారి చేతుల మీదుగా ఏర్పాటు చేసిన సరస్వతి దేవి విగ్రహం వద్ద శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, కానుమోలు మాజీ సర్పంచులు చింతల వెంకట శివ అప్పారావు, దన్నే దుర్గారావు, సీనియర్ జర్నలిస్టులు తాడి రంగారావు, మోగంటి వేంకటేశ్వరరావు (కొండ), అంబళ్ళ వెంకట రంగారావు, ఎన్.వి.ఎస్. గంగాధరరావు, సుంకర సాంబశివరావు తదితర ప్రముఖులు పాల్గొని సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు విద్యా బుద్ధి, జ్ఞాన వికాసం కోసం ప్రార్థనలు చేయగా, కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులందరికీ స్వీట్స్, ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వసంత పంచమి వేడుకలను విజయవంతం చేశారు.

## తప్పిపోయిన బాలుడిని డ్రోన్ సహాయంతో అప్పగించిన టూ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ కొండలరావు



**విజయవాడ మేజర్ న్యూస్ :** చదువుపై ఇష్టం లేక ఇంట్లో నుంచి వెళ్లిపోయిన బాలుడిని డ్రోన్ సాయంతో పట్టుకొని తల్లికి అప్పగించినట్లు విజయవాడ కొత్తపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ కొండలరావు తెలియజేశారు. అన్నమనేడి దుర్గాదేవి శివ దంపతులు వించిపేట ఆబోతుపాకల వీధిలో నివాసం ఉంటున్నారు. వారికి ఒక పాప ఒక బాబు సంతానం కలిగి ఉన్నారు. భర్త ఎలక్ట్రీషన్ గా పనిచేస్తుండగా, భార్య దుస్తుల దుకాణంలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. వారి కుమారుడు కుషాల్ కుమార్ కంకిపాడులోని అమ్మమ్మ ఇంట్లో ఉంటూ 5వ తరగతి చదువుతున్నాడు. సంక్రాంతి సెలవులకు వించిపేటలోని తల్లిదండ్రుల వద్దకు వచ్చాడు. ఈనెల 21వ తేదీ నాడు పిల్లలతో ఆడుకునేందుకు బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో బాలుడి తల్లితండ్రులు చుట్టుపక్కల వారిని అడిగి ఆచూకీ కోసం వెతికారు అప్పటికి కనిపించికపోయేసరికి భయపడి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే టూ టౌన్ సీఐ కొండలరావు సిబ్బందితో పాటుగా డ్రోన్ సహాయంతో కుషాల్ కుమారుని మహంతిపురంలోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జున రావు ఇంజనీరింగ్ కళాశాల పక్కన వీధిలో తిరుగుతున్నట్లు డ్రోన్ ద్వారా గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది బాలుడుని పట్టుకుని తల్లికి అప్పగించినట్లు సీఐ కొండల రావు తెలిపారు. చదువుపై ఆసక్తి లేక సంక్రాంతి సెలవులు పూర్తికాగానే అమ్మమ్మ ఇంటికి పంపిస్తారని భయపడి ఇంటి నుంచి వెళ్లినట్లు గుర్తించారు. బాలుడి ఆచూకీ కనుగొన్న సిఐ చిన్న కొండలరావుకి అలాగే సహాయం చేసిన సిబ్బందికి తల్లి దుర్గాదేవి కృతజ్ఞతలు తెలియజేసింది.



## సుధాకర్స్ ఐడియల్ స్కూల్‌లో మెగా అక్షరాభ్యాసం



**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** స్థానిక సుధాకర్స్ ఐడియల్ స్కూల్‌లో మెగా అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ రామకోటేశ్వరరావు పాల్గొని వసంత పంచమి సందర్భంగా సరస్వతిదేవి పూజ నిర్వహించారు. వేదమంత్రాల నడుమ చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించి, విద్యార్థులకు సరస్వతి దేవి ఔనత్యాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన యార్లగడ్డ..



**గన్నవరం, జనవరి 23, మేజర్ న్యూస్ :** దావోస్ పర్యటనను ముగించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు ఉదయం ఉండవల్లికి చేరుకున్నారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా ఉండవల్లిలోని తన నివాసానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, సహచర మంత్రులు, శాసనసభ్యులతో కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు ముఖ్యమంత్రి చంద్రబా బును కలిసి దావోస్ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసినందుకు అభినందనలు తెలిపారు. నాలుగు రోజుల పాటు సాగిన ఈ పర్యటనలో సీఎం చంద్రబాబు 36కి పైగా కీలక సమావేశాల్లో పాల్గొన్నారని యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. ప్రపంచ స్థాయి పెట్టుబడిదారులు, పరిశ్రమల ప్రతిని ధులతో విస్తృతంగా చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు. ఈ దావోస్ పర్యటన ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించే దిశగా కీలక ముందడుగు పడిం దని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ బ్రాండ్‌గా నిలిపే లక్ష్యంతో చేపట్టిన సీఎం దావోస్ పర్యటన విజయవంతమైందని ఎమ్మెల్యే యార్లగడ్డ తెలిపారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోసు జయంతి వేడుకలు



**విస్సన్నపేట మేజర్ న్యూస్ :** పట్టణంలో గల కె.వి.ఆర్.జూనియర్ అండ్ ఒకేషనల్ కాలేజీలో ప్రముఖ స్వతంత్ర సమరయోధులు ఆజాద్ హిందు ఫౌండేషన్ స్థాపకులు సుభాష్ చంద్రబోసు జయంతి వేడుకలు సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ప్రముఖ సామాజిక కార్యకర్త శివ సత్యనారాయణ అధ్యక్షత వహిస్తూ బోసు స్ఫూర్తిని నేటి యువతరం తప్పక కొనసాగించాలని స్వతంత్ర పోరాటంలో బోసు పాత్ర ఎప్పటికీ స్థిర స్థాయిగా నిలిచి ఉంటుందని ముఖ్యంగా ముఖ్యంగా విద్యార్థినీ విద్యార్థులు బోసు అడుగుజాడల్లో నడవాలని పేర్కొనడం జరిగింది.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999